పీఎంఎఫ్‌పిఈ క్లస్టర్లను నెలకొల్పాలి: కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం: ప్రధాన మంత్రి ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ ప్రైజెస్ (పీఎంఎఫ్‌పిఈ) కింద జిల్లాలో కుటీర ఆహార పరిశ్రమల యూనిట్ల స్థాపనకు క్లస్టర్లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. పీఎంఎఫ్‌పిఈ, ప్రాథమిక రంగాల వృద్ధిపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు, ఎస్.హెచ్.జి బృందాలు, వ్యక్తిగత యూనిట్లు స్థాపించుకునేలా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించి దరఖాస్తు చేసుకునేలా చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం ప్రాథమిక రంగాల వృద్ధిపై సమీక్షిస్తూ సేంద్రియ వ్యవసాయం జిల్లాలో ఎక్కువగా జరుగుతుందని, కావున సేంద్రియ పంటల రైతులను ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, పట్టు, పశు సంవర్ధక శాఖల అధికారులు కె.రాబర్ట్ పాల్, బి శ్యామల, వి.తిరుపతయ్య, ఎ.వి.సాల్మన్ రాజు, డా.ఎస్.మన్మధరావు, ఎల్డీఎం ఎన్.విజయ స్వరూప్, డీఆర్డిఏ పీడీ వై.సత్యం నాయుడు, కేవికె శాస్త్రవేత్త డా.శ్రీనివాస్ రాజు, పీఎంఎఫ్పీఈ జోనల్ మేనేజర్ ఐ.శ్రీనివాస్, సభ్యులు, ఐటిడీఏ, డివిజనల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

1/70 చట్టం జోలికొస్తే ఖబడ్దార్

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్/బెలగాం : గిరిజనుల జీవనాధారమైన 1/70చట్టం జోలికి వస్తే చూస్తూ ఊరుకోమని గిరిజన, ఆదివాసీ, రైతు కూలీ సంఘాల నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ మేరకు స్పీకర్ అయ్యన్న పాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలని చేసిన వ్యాఖ్యలకు నిరసన గా 11,12 తేదీల్లో జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త "ఏజెన్సీ బంద్"లో భాగంగా పార్వతీపురంలో "బైక్ ర్యాలీ" నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఒకవైపు జీఓ 3 లేక ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు దూరమౌతున్న నేపథ్యంలో, మరో వైపు షెడ్యూల్డు గ్రామాల గుర్తింపు లేక అనేక, సరైన జీవన స్థితిగతులు కరువై అవస్థలు పడుతున్న గిరిజనులకు అడవికి దూరం చేసి బ్రతుకులు లేకుండా అటవీ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే చర్యలను చూస్తూ ఊరుకోమని స్పష్టం చేసారు. 1/70 చట్టం రద్దు, సవరణ వంటి ఆలోచన మానుకోవాలని డిమాండ్ చేసారు. పార్వతీపురం సుందరయ్య భవనం నుండి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్, రాయగడ రోడ్డు మీదుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కద్రక రామస్వామి, ఆదివాసీ హక్కుల వేదిక నాయకురాలు జయలక్ష్మి, రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) నాయకులు ఎం.భాస్కరరావు (భాష), అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు బొత్స నర్సింగ రావు, శ్రామిక మహిళా సంఘం నాయకురాలు వి.ఇందిరా, ప్రగతి శీల మహిళా సంఘం నాయకురాలు పోలా రమణి, రైతు సంఘం నాయకులు ఎం. కృష్ణమూర్తి, సిపిఐ నాయకులు తోట జీవన్, సిఐటియు నాయకులు యమ్మల మన్మధరావు, గొర్లి వెంకటరమణ, ఎఐఎస్ఎఫ్ నాయకులు బి. రవి కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు డేవిడ్, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు బి. సూరిబాబు, పాకల సన్యాసిరావు, అఖిల భారత గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం (అయ్యార్ల) నాయకులు పి. సంగం, రైతు కూలీ సంఘం నాయకులు రాజు, పట్టణ వర్ధక కళాసి సంఘం నాయకులు సర్వేశ్వరరావు, సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

మక్కువ: 1/ 70 చట్టంపై అయ్యన్న వ్యాఖ్యలకు నిరసనగా రైతు కూలీ సంఘం (ఆంధ్ర ప్రదేశ్), ఏజెన్సీ గిరిజన సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా మక్కువ కేంద్రంలో బంద్‌ను పాటించడం జరిగింది. 1/70, పీసా చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని, నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలన్నింటినీ షెడ్యూల్ గ్రామాలలో కలపాలని తదితర డిమాండ్‌లతో

బంద్‌ను చేపట్టారు. మక్కువ పట్టణంలో కర్రల మిల్లు నుంచి నాలుగు రోడ్ల సెంటర్ మీదుగా మార్కెట్ వరకు ర్యాలీ చేపట్టారు. చివరగా నాలుగు రోడ్ల కూడలి వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఊయక ముత్యాలు, ఉపాధ్యక్షులు పీడిక అసిరి, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు మర్రి చెంచు పాల్గొన్నారు.

పిచ్చిమొక్కల తొలగింపు

విశాలాంధ్ర - పాచిపెంట: పాచిపెంట నుండి సాలూరు వెళ్లే ప్రధాన వీటి రహదారికి రెండు వైపులా పిచ్చి మొక్కలు పేరుకుపోయాయి. పిచ్చి మొక్కలతో ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు అన్న శీర్షికతో విశాలాంధ్ర దినపత్రికలో వెలువడిన కథనానికి అధికారులు స్పందించారు. బ్లేడు ట్రాక్టర్‌తో రెండు వైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు.

విశాలాంధ్ర ఎఫెక్ట్

ప్రతి రైతుకు భూ ఆధార్ రిజిస్టర్ తప్పనిసరి

విశాలాంధ్ర - బలిజిపేట: ప్రతి రైతుకు భూ ఆధార్ రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలని బలిజిపేట వ్యవసాయ అధికారి ఎం.శ్రావణ్ కుమార్ తెలిపారు. వ్యవసాయ పథకాలు వర్తించాలంటే భూ ఆధార్ రిజిస్టర్ తప్పనిసరన్నారు. మంగళవారం సుభద్ర అరసాడ గ్రామంలో ఫార్మర్ రిజిస్టర్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ అలాంటి వ్యవసాయ పథకాల వర్తింపునకు పట్టాదారు పాసుపుస్తకం లేదా వన్ బి ఆధార్ కార్డు నెంబర్ ఆధార్ లింక్ అయిన మొబైల్ నెంబర్ తీసుకుని ఈనెల 25వ తేదీలోపు రైతు సేవ కేంద్రం వద్ద నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

నీటి సమస్య లేకుండా ముందస్తు ప్రణాళిక

విశాలాంధ్ర - కొమరాడ: గిరిజన గ్రామాల్లో నీటి సమస్య లేకుండా ముందస్తు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు గ్రామీణ మంచినీటి విభాగం జేఈ గౌరీ శంకర్ అన్నారు. రానున్న ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని గిరిజన గ్రామాల్లో మంచినీటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. మంగళవారం చోళ పదం పంచాయితీ రబ్బ, వనధార గ్రామాల్లో పర్యటించారు.



31 పంచాయతీలో ప్రతి గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. అలాగే మరికొద్ది రోజుల్లో కాష్ ప్రోగ్రాం నిర్వహిస్తామని తెలిపారు.

ఎం.ఎస్.ఎం.ఏ సర్వేపై సమావేశం

విశాలాంధ్ర - వీరఘట్టం: మండల పరిషత్ కార్యాలయంలో పీఎం సూర్య ఘర్, ఎంఎస్ఎంఈ సర్వే హౌస్ ఓల్డ్ జియో ట్యాగింగ్ పారిశుద్ధ్యం కార్యక్రమాలపై పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. సర్వేను పటిష్టంగా చేయాలని ఎంపీడీఓ వెంకటరమణ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ ఎలక్ట్రికల్ అనిల్ కుమార్, ఏవో డి.వెంకట్రావు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

విశాలాంధ్ర - సీతంపేట: మండల కేంద్రంలో రోడ్డు భద్రత నియమాలపై వాహన చోదకులకు పోలీసులు మంగళవారం ఎన్టీఆర్ పార్క్ వద్ద అవగహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ అమ్మనరావు, ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన హక్కుల్ని కాలరాసే ఉద్దేశం కూటమికి లేదు

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల

విశాలాంధ్ర - కురుపాం: గిరిజన హక్కుల పరిరక్షణపై కూటమి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచెర్ల వీరేశ్ చంద్ర దేవ్ స్పష్టం చేశారు. 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం లేదని, గిరిజన భూములు గిరిజనులకే చెందాలనే సిద్ధాంతానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. తప్పుడు ప్రచా రాలను నమ్మవద్దని, గిరిజనుల అభి వృద్ధికి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. గిరిజన జాతుల పరిరక్షణ భారతీయ సంస్కృతిని కాపాడు కోవడమే ప్రభుత్వ విధానం అని ఆయన పేర్కొన్నారు. అందుకే గిరిజనుల విద్య, వైద్యం, జీవన ప్రమాణాల మెరుగుదలకు నిరంతర కృషి చేస్తూనే, అరకు కాఫీ సహా గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆయన అన్నారు.

గర్భిణీల ఆరోగ్యంపై నిరంతర పర్యవేక్షణ

విశాలాంధ్ర - గరుగుబిల్లి: గర్భిణీల సుఖ ప్రసవమే ధ్యేయంగా వైద్య సేవలు అందించాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టీ. జగన్ మోహనరావు పేర్కొన్నారు. బలిజిపేట, గరుగుబిల్లి పిహెచ్సీల్లో గర్భిణీ ఆరోగ్య తనిఖీలు కోసం నిర్వహించిన పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని మంగళవారం పరిశీలించారు. హీమోగ్లోబిన్ శాతం ప్రతీ నెలా ఏ మేరకు వృద్ధి చెందుతుందన్న నివేదికలను పరిశీలించారు. పోషకాహారం సరిగా తీసుకోవడం, ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు ప్రతీ రోజూ వేసుకోవాలని తద్వారా రక్త హీనతకు గురి కాకుండా ఉంటారన్నారు. హైరిస్క్ సమస్యలను సకాలంలో గుర్తించాలని నిరంతర పర్యవేక్షణ ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ క్రాంతి కిరణ్మయి, డాక్టర్ ఎస్.సంతోష్ కుమార్, డిపిహెచ్ఎంఓ కె.ఉషారాణి, డిసిఎం డి.విజయలత, ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు, సూపర్వైజర్స్ చిన్నమ్మ, రమణమ్మ, ప్రసాద్, కన్నా, చంద్రకళ, నాని పాల్గొన్నారు.

రాజన్నదొరపై విమర్శలు తగదు

విశాలాంధ్ర - సాలూరు: మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొరని వ్యక్తిగతంగా విమర్శించిన టీడీపీ నాయకులు గతంలో ఆయన నుంచి లబ్ధి పొందారో లేదో అన్నది వాళ్ల మనస్సాక్షిని ప్రశ్నించుకోవాలని వైసీపీ నాయకులు హితవు పలికారు. పరిపాలనలో లోపాలుంటే వాటిని వేలెత్తి చూపడం ప్రతిపక్షం బాధ్యత అన్నారు. పాలనా పరమైన లోపాలను వేలెత్తి చూపితే వ్యక్తిగత విమర్శలు చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించందని దీనిని ప్రతిపక్షం ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేయడం సబబు కాదన్నారు. గుమ్మిడి సంధ్యారాణి మంత్రి పదవిలో ఉండి మాజీ ముఖ్యమంత్రిని సైకో అని సంభోధించడం తగదని, రాజకీయాలలో పదవులు శాశ్వతం కాదన్న విషయం గుర్తెరగాలన్నారు. 18 సంవత్సరాలు పాటు ఎమ్మెల్యేగా ఉన్న రాజన్నదొర ఏనాడు వ్యక్తిగత విమర్శల జోలికి పోలేదన్నారు. రాజకీయాలలో విమర్శలు సహజం అలాగని శృతిమించి వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదన్నారు. నియోజకవర్గంలో రహదారులు, వంతెనలు వంటివి రాజన్నదొర కృషితోనే నిర్మించబడ్డాయన్నారు. రాజన్నదొర హయాంలో నిర్మించబడిన వాటికి టెంకాయలు టీడీపీ వారు కొట్టి ప్రారంభించారన్నారు. మోసూరు, కందులపదం బ్రిడ్జిలు రాజన్నదొర కృషితో నిర్మాణం జరిగితే తెదేపా వాళ్లు టెంకాయలు కొట్టారన్నారు. ఈ కార్యక్రమంలో నెమలిపిట్ట కళ్యాణ్, పిరిడి రామకృష్ణ, గొర్లి వెంకటరమణ, బలరాం, మజ్జి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

జానుముల్లువలస, గాదెలవలసలలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని జానుముల్లువలస, గాదెలవలస గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి అవినాష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రైతులు ప్రతీ ఒక్కరు ఈపోర్టల్ లో తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రైతులు ఈ నెలాఖరి లోపు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర మన్యం బంద్ సంపూర్ణం

శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న 1/70 చట్టంపై చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు తలపెట్టిన రెండు రోజుల మన్యం బంద్ విజయవంతంగా జరిగింది. బంద్ కారణంగా ఆందోళన కారులు రోడ్డు పైకి చేరుకుని దుకాణాలను మూసివేయించారు. వాహనాల రాకపోకలు నిలిచి పోయాయి.

విశాలాంధ్ర - అరకులోయ: ఆదివాసి అఖిలపక్షాలు 1/70 పరిరక్షణ కొరకు చేపట్టిన రాష్ట్ర మన్యం బంద్ సంపూర్ణంగా కొనసాగింది. స్పీకర్ అయ్యన్న పాత్రుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మన్యంలో 11, 12 తేదీల్లో నిర్వహిస్తున్న బంద్ మొదటి రోజు సంపూర్ణంగా జరిగింది. పర్యాటక రంగ అభివృద్ధి కోసం 1/70 చట్టాన్ని సవరించాలన్న స్పీకర్ అయ్యన్నపాత్రుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘాలు, పలు అఖిల పక్ష పార్టీలు పార్టీలకు అతీతంగా పిలుపునిచ్చిన బంద్‌కు వైసీపీ కూడా మద్దతు తెలిపింది. బంద్ కారణంగా అరకులోయలో ఆందోళనకారులు రోడ్డుపైకి చేరుకుని దుకాణాలను మూసివేయించారు. వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే పలు పర్యాటక కేంద్రాలు బొర్రా గుహలు, తడిగూడ జలపాతం, యూ పాయింట్, ఊడెన్ బ్రిడ్జ్, గిరిజన సంస్కృతిక మ్యూజియం, పద్మాపురం ఉద్యానవనం, చాపురాయి జలపాతం వెలవెలబోయాయి. ఈ బందు 48 గంటలు ఉండడంతో అరకులోయ ప్రాంతంలో కర్ఫ్యూ వాతావరణం నెలకొంది. బందుకు పిలుపునివ్వడంతో అల్లూరి జిల్లా మన్యమంతా పోలీసుల బలగాలతో బందోబస్తు నిర్వహించింది. బంద్ ప్రకటించడంతో నేడు జరగవలసిన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ వాయిదా వేసినట్టు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. ఈ బంద్ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం, ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, ఆదివాసి గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు బలదేవ్, గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, వైసిపి నాయకులు కమిడి అశోక్, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ హిమాగిరి, ఎస్సై గోపాలరావు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కొయ్యూరు: అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు తలపెట్టిన రెండు రోజుల మన్యం బంద్‌కు విశేష స్పందన లభించింది. మండలంలో

రాజేంద్రపాలెం, డౌనూరు, కాకరపాడు జంక్షన్లో తలపెట్టిన బంద్‌కు వ్యాపారస్తులు, వాహనదారులు స్వచ్ఛందంగా సహకరించారు. ఆర్టీసీ బస్సులు మాత్రం కొన్నిచోట్ల నడపలేదు. డౌనూరులో మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల నుండి జెడ్పీటీసీ వార నూకరాజు ఆధ్వర్యంలో చెక్‌పోస్ట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. దీంతో కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.వెంకటరమణ ఎస్సై కిషోర్ అక్కడికి చేరుకొని నిరసనలు చేపడుతున్న వారిని విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి ఇరవాడ దేవుడు, సీపీఎం నాయకులు షణ్ముఖ సూరిబాబు, వైసీపీ అల్లూరి జిల్లా కార్యదర్శి సుమ్మర్ల సూరిబాబు, వైస్ ఎంపీపీ అంబటి నూకాలమ్మ, ఏపీ గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షుడు దర్శి సతీష్, గిరిజన జేఏసీ నాయకులు ఉల్లి సూరిబాబు, గుమ్మ రాంబాబు, మాదల సత్యనారాయణ, గిరిజన సమైక్య మండల కార్యదర్శి పోత్తూరు వెంకీ, సీపీఐ నాయకులు సుర్ల వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు నర్సి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బంద్ నేపథ్యంలో అడుగడుగునా పహారా

చింతపల్లి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా అన్ని గిరిజన సంఘాలు, వైసీపీ సహా అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు చేపట్టిన మన్యం బంద్ నేపథ్యంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట చర్యలు చేపట్టారు. అల్లూరి జిల్లా ఎస్పి అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు చింతపల్లి ఏఎస్పీ నవజ్యోతి మిశ్రా పర్యవేక్షణలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వినోద్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్ వి.వెంకటేశ్వరరావులు ముఖ్య కూడళ్లలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక బస్టాండ్, హనుమాన్ కూడలి సహా ముఖ్యమైన ప్రాంతాల్లో ఏపీఎస్పీ అసిస్టెంట్ కమాండెంట్ డి.వినీత నేతృత్వంలో సీఆర్పీఎఫ్ పోలీసులు అడుగడుగునా పహారా కాశారు.

డుంబ్రిగుడ: గిరిజనులకు రక్షణ కవచంగా ఉన్న 1/70 చట్టాన్ని సవరించాలని గిరిజన సంఘం, అఖిల ప్రజాసంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్ర మన్యం బంద్ విజయవంతమైంది. మండలంలో గిరిజన సంఘం, సిపిఎం, అఖిల పక్షం పార్టీలు, ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో రహదారిపై నిరసన చేపట్టారు. పలు దుకాణాలు మూతబడగా, ప్రైవేట్, ప్రభుత్వ బస్సులు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. ఎంఎల్సి రవిబాబు పాల్గొని సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి ఎస్‌బి పోతురాజు, పి.సురేష్‌కుమార్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.సూర్యనారాయణ, నాయకులు సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షుడు పి.పరశురాం, నాయకులు బి.సింహాచలం, సిహెచ్ కృష్ణారావు, వైస్ ఎంపీపీ ఎస్.ఆనంద్, మాజీ జడ్పీటీసీ ఎం.శ్రీరాములు, యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం జిల్లా నాయకులు ఎస్.కన్నయ్య, ఎం.సత్యనారాయణ, మండల అధ్యక్షుడు ఎస్.బాలకృష్ణ, అల్లూరి యూత్ అధ్యక్షుడు కె.సూర్య ప్రకాష్, కార్యదర్శి నవాసుర్య, తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: బంద్ కారణంగా మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్, స్టేట్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా దుకాణ షాపులు మూతపడ్డాయి. రావ సెంటర్ వద్ద నిర్వహించే మంగళవారం వారపు సంత కూడా బోసి పోయింది. సంతారి, బూరుగు పుట్టు, ఉప్ప పరిసర ప్రాంతాల్లో వాహనాలు రాకుండా రోడ్డుమీద బైటాయించి కర్రలు పెట్టి బంద్ నిర్వహించారు. మండల కేంద్రంలో గిరిజన సంఘం, సిపిఎం,

వైసీపీ నేతలు సంయుక్తంగా బంద్ నిర్వ హించారు. ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, ఎంపీపీ కూడా రాజుబాబు, వైస్ ఎంపీపీ సుడిపల్లి కొండలరావు, ఆదివాసి మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ హైమావతి, గిరిజన సంఘం నాయకులు కృష్ణారావు, సోమన్న, సిపిఎం మండల కార్యదర్శి లక్ష్మణరావు, రామారావు, జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి సభ్యుడు ఎం. విశ్వేశ్వర రావు, సర్పంచులు, ఎంపీటీసీలు అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెదబయలు: మండలంలో తెల్లవారుజామున 5 గంటల నుండి సాయంత్రం వరకు సంపూర్ణంగా బంద్ జరిగింది. స్పీకర్ అయిన పాత్రుడు ఆదివాసులకు క్షమాపణ చెప్పాలని, 1/70 చట్టం పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు మజ్జి చంద్రబాబు సింహాచలం, సిపిఎం మండల కార్యదర్శి బొండా సన్నిబాబు, బొండా గంగాధరం, మాజీ ఎమ్మెల్యే శెట్టి పాల్గుణ, గంపరాయి సూరయ్య, సందడి కొండబాబు, జంబు దేవరాజు, పల్టాసింగి భాస్కరరావు, పద్మాకర్ బాలమ నాయుడు, బొంగరం నాగం నాయుడు, గూడ సింహాద్రి, కొంట సూర్యనారాయణ, వంతుల ఆనంద్ రావు, మర్రిచెట్టు పోతురాజు, లోహిదాసు, సిట్టయ్య, పలాసి మచ్చలింగం, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ముంచింగిపుట్టు: అఖిలపక్ష సంఘాలు, వివిధ సంఘాల నాయకులు నాలుగు రోడ్ల కూడలికి వచ్చి బంద్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘ నాయకులు మాట్లాడుతూ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు 1/70 చట్టలను సవరించాలని చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బాబురావు, రామకృష్ణ, లైకొన్, మలంనాయుడు, నీలంబరం, నీలకంఠం, జగబందు, రమేష్, సత్యనారాయణ, గాసిరందొర పాల్గొన్నారు.

పాడేరు: పాడేరులో మన్యం బంద్ మొదటి రోజు విజయవంతంగా ముగిసింది. స్వచ్ఛందంగా గిరిజన ఆదివాసీ ప్రజలు వేకువ జాము నుండి అఖిలపక్ష రాజకీయ ప్రజా సంఘాలు అల్లూరి జిల్లా కేంద్రంలో ఆర్టీసీ కాంప్లెక్స్, సాయి బాబు గుడి, గోందురు ప్రాంతాల్లో పూర్తిగా బ్లాక్ చేసి వాహనాలు రాకుండా అడ్డుకొన్నారు. బంద్ కారణంగా దుకాణ సముదాయాలు, వ్యాపార వాణిజ్యలు మూతపడ్డాయి. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు తెరుచుకొన్నాయి. అలాగే ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. రోడ్లపై వచ్చిన వాహనాలపై ఎక్కడికక్కడ నిలుపుదల చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష రాజకీయ నాయకులు ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో బంద్ సంపూర్ణంగా జరిగింది. స్వచ్ఛందంగా షాపులను యజమానులు మూసివేశారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ సంస్థలు అన్నీ కూడా స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు సాగిన ధర్మన పడాల్, పిసా కమిటీ మండల అధ్యక్షులు లకే రామకృష్ణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు ఎస్.రామకృష్ణ, మత్స కొండబాబు, పండన్న, సొలభం సర్పంచ్ హనుమంతరావు, లువ్వాసింగి ఎంపీటీసీ సన్యాసి దొర, గేమ్మెలి ఎంపిటిసి కుడుముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా జీకేవీధి మండలం దారకొండలో అఖిలపక్ష నాయకులు మంగళవారం బంద్ చేపట్టారు. 1/70 చట్టానికి తూట్లు పొడిచి ఆదివాసీల ఉసురుపోసుకోవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకరి విష్ణుమూర్తి, సిపిఎం మండల కార్యదర్శి బాకూరి కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్‌లు అల్లంగి రాజు, పూజారి బాబురావు, దారకొండ సర్పంచ్ నడిగొట్ల రాజు, గుమ్మిరేవుల సర్పంచ్ ముర్ల కమల, మాజీ ఎంపిటిసిలు కాకూరి లక్ష్మణరావు, కిల్లో గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలో చిలకలగెడ్డ పంచాయితీ వెంకయ్యపాలెం వద్ద 1/70 చట్టం సవరణ చేయాలని స్పీకర్ చింతకాయల ఆయన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ దీసరి గంగరాజు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్న వనరులు తరలించడానికి కుట్రలు చేయడం తగదన్నారు. ఇప్పటికే నూటికి నూరుశాతం ఉద్యోగాలు ఇచ్చే జి.ఒ నెంబర్ 3 రద్దు చేశారని, గిరిజనులకు తీవ్ర స్థాయిలో నష్టం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పాగి అప్పారావు, వైసిపి మండల అధ్యక్షుడు కొర్ర.సూర్యానారాయణ, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ మదీనా, సర్పంచ్ మజ్జి అప్పారావు, సిపిఎం పార్టీ నాయకులు వేంగడ మాజీ సర్పంచ్ సివేరి కొండలరావు, మామిడి.కృష్ణ, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

విభిన్న తరహా పూల బొకేలతో అమెజాన్ డాట్ ఇన్ ఫ్యాషన్ స్టోర్

విశాలాంధ్ర - పాడేరు: విస్తృతమైన శ్రేణి బహుమతుల కోసం నూతన వేదిక ద్వారా వివిధ రకాల ఉత్పత్తులు అందుబాటులోకి తీసుకువచ్చినట్టు అమెజాన్ డాట్ ఇన్ ప్రాంతీయ ప్రతినిధి వెల్లడించారు. అమెజాన్ డాట్ ఇన్‌లో ప్రత్యేకంగా రూపొందించిన వాలెంటైన్స్ డే స్టోర్‌లో తాజా పూలు మొదలుకుని, ఎప్పటికీ నచ్చే చాక్లెట్లు, స్టైలిష్ యాక్సెసరీలు, మైమరపించే ట్రీట్స్, మధురస్మృతులను చిరకాలం నిలిపి ఉంచగలిగేందుకు ఉపయోగించేందుకు మన సారా ఇచ్చే బహుమతుల వరకు, విస్తృతశ్రేణి సామాగ్రిలు ఉన్నాయన్నారు. క్యాడ్బరీ, ఫెరేరో రోషర్, లింట్, గీవా, బెలా వీటా, మెక్కాఫీన్, ఇంకా మరెన్నో బ్రాండ్ల నుండి లక్షలాది ఉత్పత్తులు లభిస్తాయన్నారు. వీటన్నింటిని భారతదేశంలో 100 శాతం సర్వీసబుల్ పిన్ కోడ్లలో ఎక్కడైనా సరే, మీరు ప్రేమించేవారి గుమ్మం వద్దకు డెలివర్ చేయించవచ్చునని చెప్పారు. అమెజాన్ తాజా పూల డెలివరీతో 6000 లకు పైగా ఆప్షన్ల నుండి కస్టమర్లు ఎంపిక చేసుకోవచ్చునన్నారు. వాటిలో క్లాసిక్ ఎర్ర గులాబీలు, విలాసవంతమైన బొకేలు ఉన్నాయన్నారు.

పత్రికా విలేఖర్లు కావలెను

విశాలాంధ్ర తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఈ క్రింది మండలాలు **మారేడుమిల్లి, రంపచోడవరం,** ప్రాంతాలకు అనుభవం గల విలేకరులు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెం. **7989138129, 7386603589**

స్పీకర్ వ్యాఖ్యలకు నిరసనగా మన్యం బంద్ ప్రశాంతం

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యలకు నిరసనగా అల్లూరి జిల్లాలో గిరిజనులు 48 గంటల నిరవధిక బంద్‌కు పిలుపు నివ్వడంతో మంగళవారం రాజవొమ్మంగిలో బంద్ ప్రశాంతంగా జరిగింది. గిరిజన సంఘం నేతలు ఉదయమే రోడ్లపైకి వచ్చి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అయ్యన్న పాత్రుడు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, 1/70చట్టాన్ని మరింత పటిష్ట పరచాలని, ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాలి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తాము సూరిబాబు, గంపా నాగరాజు, సింగిరెడ్డి అచ్చరావు, చీడి శివ, కొండ్ల సూరిబాబు, కుంజం జగనాదం, ఈశ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురంలో బంద్ ప్రశాంతం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం: అఖిలపక్ష, ఆదివాసి గిరిజన సంఘాలు తలపెట్టిన మన్యం బంద్ మంగళవారం ప్రశాంతంగా నిర్వహించారు. బంద్ సందర్భంగా వ్యాపార సముదాయాలు, హెూటళ్లు ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి. ఆటోలు కూడా తిరగలేదు. భద్రాచలం - రేకపల్లి బస్సులు యధావిధిగా నడవడం కొసమెరుపు. పోలీస్ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఆదివాసి గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం గిరిజనులకు అన్యాయం చేయదు

జిసిసి డైరెక్టర్ బొర్రా నాగరాజు

విశాలాంధ్ర - పాడేరు: ఆదివాసి చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ డైరెక్టర్ బొర్రా నాగరాజు అన్నారు. 1/70 చట్టాన్ని సవరించాలని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యాలను నిరసిస్తూ 11, 12 తేదీల్లో 48 గంటల నిరవధిక మన్యం బంద్‌కు ఆయన స్పందిస్తూ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. విలేకరులతో మాట్లాడుతూ గిరిజనులు ఎవరు ఆందోళన చెందవద్దని గిరిజన చట్టాలను ప్రభుత్వం మార్చే ఉద్దేశం లేదని ఆయన అన్నారు. గిరిజన అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వైసీపీ ప్రభుత్వం కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇటువంటి తప్పుడు ఆరోపణలు చేస్తుందని అన్నారు. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్ గిరిజనుల జీవితాలతో ఆడుకున్నారన్నారు. ఇప్పటికే గిరిజన సంక్షేమ మంత్రి గుమ్మడి సంధ్యారాణి 1/70 చట్టం సవరణ చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టమైన హామీ ఇచ్చి ఉన్నారని ఎవరు దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

శంబర పోలమాంబ ఆలయానికి పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర - మక్కువ: మన్యం జిల్లా మక్కువ మండలం సంబర గ్రామంలో రాష్ట్ర గిరిజన పండగ జాతరగా పేరు పొందిన శ్రీశ్రీ శంబర పోలమాంబ మూడవ జాతర భక్తులతో కిటకిటలాడింది. మొదటి వారం జాతర తలపించేలా మూడో వారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు ఆలయ కార్య నిర్వాహక అధికారి వివి సూర్యనారాయణ తెలిపారు. మొదట వనముగుడి వద్ద మొక్కులు చెల్లించుకుని అనంతరం గ్రామంలో చదురు గుడివద్దకు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చే భక్తులకు త్రాగునీరు, మౌలిక సదుపాయాలు ఆలయ సిబ్బంది కల్పించారు. సాలూరు సీఐ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

1/70 చట్టాన్ని పూర్తిస్థాయిలో పరిరక్షిస్తాం

మాజీ జిసిసి చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎంవి వి.ప్రసాద్

విశాలాంధ్ర - కొయ్యూరు: 1/70 యాక్టును మార్చే ఎలాంటి ఆలోచన రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి లేదని, ఆదివాసి చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి ప్రభుత్వము కట్టుబడి ఉందని మాజీ జిసిసి చైర్మన్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎంవివి ప్రసాద్ తెలియజేశారు. గత రాష్ట్ర ప్రభుత్వ హాయములో రద్దయిన జీవో నెంబర్ 3ని పునరుద్ధించి గిరిజనులకు గిరిజన ప్రాంతాల్లో 100% ఉద్యోగ కల్పనకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టమైన హామీ ఇచ్చారని ఆయన అన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం, చట్టాలను గౌరవిస్తామని కూటమి ప్రభుత్వంలో గిరిజనులకు ఎటువంటి హాని తలపెట్టే ఏ ఆలోచన చేయమని నారా చంద్రబాబు నాయుడు స్పష్టంగా హామీ ఇచ్చారని తెలిపారు.

గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - చింతూరు: గుండె వ్యాధులపై ప్రజలకు, ఆశ వర్కర్‌లకు డా. సాయి కిషోర్ రెడ్డి (ఫిజీసియన్) అవగాహన కల్పించడం జరిగింది. గుండెకు సంబంధించిన ఇబ్బంది ఉన్నట్లయితే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని సూపరింటెండెంట్ డా. ఎంవి.కోటిరెడ్డి తెలిపారు. గుండె నొప్పి వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గుండె నొప్పి వచ్చిన వారికి గంట వ్యవధిలో అందించే రూ.నలభై ఐదు వేల విలువైన ఇంజక్షన్‌ను చింతూరు ఆసుపత్రిలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా సాయి కిషోర్ రెడ్డి (ఫిజీసియన్), డా శశికళ (గైనకాలజిస్ట్), డా శ్రీ హర్ష (పెడియాట్రీషియన్) డా స్పందన, కుమారి (హెడ్ నర్స్), ఆశ వర్కర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

గంగాడలో డీఈసీ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - బలిజిపేట: డీఈసీ మాత్రలు ప్రజలకు మింగించడంలో ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీలదే కీలక పాత్ర అని జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు. మండలంలోని గంగాడ, నారంనాయుడు వలస గ్రామంలో

ఫైలేరియా మాత్రల పంపిణీని పరిశీలించారు. గంగాడ అంగన్వాడీ కేంద్రంలో జరుగుతున్న బూత్ ఆక్టివిటీని స్వర్ణలత, శ్రీదేవిలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నారంనాయుడు వలసలో పిల్లలకు మాత్రలు వేసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి అంగన్వాడీలు లక్ష్మీ, భవానిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ వెంకటరమణ పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

9 మంది అరెస్టు

విశాలాంధ్ర - వై.రామవరం: వై.రామవరం మండలం చవిటీ దిబ్బలు గ్రామం శివారులో మంగళవారం పేకట శిబిరంపై పోలీసులు దాడి జరిపారు. తమకు అందిన సమాచారం మేరకు దాడి జరిపి 9 మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. వారివద్ద నుండి 8790 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎక్కడైనా పేకాట, జూదం, కోడిపందాలు ఆడితే చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు.

నేడు శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించనున్న నాక్ బృందం

విశాలాంధ్ర - పార్వతీపురం: జిల్లా కేంద్రంలో గల శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నాక్ బృందం (జాతీయ అంచనా గుర్తింపు కౌన్సిల్ బృందం) బుధవారం సందర్శించనుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు, ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ బలగ శాంతకుమారిలు తెలిపారు. ముగ్గురు సభ్యులు గల బృందం కళాశాలను సందర్శించి కళాశాలలో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, కళాశాలలో ఉండే అన్ని రకాల అంశాలను పరిశీలన చేస్తుందన్నారు. బృందంలో డాక్టర్ సత్యనారాయణ శిరసాని (తెలంగాణ) చైర్మన్‌గా, డాక్టర్ చంద్రకాంత్ యత్నూర్ (కర్ణాటక) మెంబర్ కో ఆర్డినేటర్‌గా, డాక్టర్ సుభాష్ వద్గుల (మహారాష్ట్ర) సభ్యులుగా ఉన్నారని, రెండు రోజులపాటు కళాశాలలో వారు పర్యటించి పలు అంశాలను పర్యవేక్షించనున్నారని తెలిపారు. కళాశాలలో ఉన్న ప్రిన్సిపాల్, ఐక్యూఏసి కోఆర్డినేటర్, అధ్యాపకులతో ముఖాముఖితోపాటు కళాశాలలో ఉన్న లైబ్రరీ, లేబరేటరీ, కంప్యూటర్ ల్యాబ్, క్రీడా మైదానం, గ్రీనరీ, పచ్చదనం పరిశుభ్రత, అన్ని రకాల మౌలిక సదుపాయాలను పరిశీలించనుంది. కళాశాలలో యోగా, కంప్యూటర్, ప్లేస్మెంట్ సెల్, కెరీర్ కౌన్సిలింగ్ కేంద్రం, విద్యార్థులతో ముఖాముఖి తదితర అంశాలను పరిశీలించనుందన్నారు. నాక్ బృందం పరిశీలనలో మంచి గ్రేడ్ వస్తే కళాశాలలో మౌలిక వసతులు పెద్ద ఎత్తున కల్పించడానికి అవకాశం ఉండనుంది.

1/70 చట్టం పటిష్ట అమలే కూటమి లక్ష్యం

విజయనగరం ఆర్టీసీ రీజనల్ జోన్ చైర్మన్ ఎస్.దొన్ను దొర

విశాలాంధ్ర - అరకులోయ: గిరిజన ప్రాంతంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని విజయనగరం ఆర్టీసీ రీజనల్ జోన్ చైర్మన్ ఎస్.దొన్నుదొర అన్నారు. మంగళవారం చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. వైసీపీపై దొన్నుదొర మండిపడుతూ గిరిజన ప్రాంతంలో వైసీపీ చేస్తున్న దొంగ ప్రచారాలను గిరిజన ప్రజలు నమ్మే పరిస్థితులలో లేరని అన్నారు. 1/70 చట్టాన్ని తొలగిస్తున్నారన్న మాటలు నిజం కాదని, ఇది కేవలం రాజకీయ పరమైన విమర్శ మాత్రమే అని ప్రజలు గుర్తుపెట్టుకోవాలని ఆయన అన్నారు. 1/70 చట్టాన్ని పటిష్టానికి కూటమి కట్టుబడి పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. గిరిజన అభివృద్ధి చెందాలంటే కేవలం టీడీపీ హయాంలోనే అభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. గత 5 సంవత్సరాలు వైసీపీ ప్రభుత్వం 1/70 చట్టాన్ని తుంగలో తొక్కి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ చింతపల్లి, అనంతగిరి మండలాలలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేసిందని ఆయన గుర్తు చేశారు. అప్పుడు ప్రతి పక్షంలో ఉన్నపుడు ధర్నాలు, రాస్తారోకోలకు అనుమతి ఇవ్వలేదని కానీ నేడు కూటమి ప్రభుత్వం రాజ్యాంగాన్ని గౌరవించి ధర్నాలు, ర్యాలీలు, బంద్‌లకు అనుమతి ఇస్తుందని చెప్పారు. గిరిజనుల విద్య, వైద్యం, రహదారులు, మంచినీటి, గిరిజన జీవన ప్రామాణిక పట్ల చిత్తశుద్ధితో పని చేస్తుందని అలాగే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అరకు కాఫీతోపాటు గిరిజన ఉత్పత్తులను మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అయ్యేవిధంగా ప్రభుత్వం చొరవ తీసుకుందని మీడియాకు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి

ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్

విశాలాంధ్ర - చింతపల్లి: ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేస్తామని స్థానిక ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.ఇందిర ప్రియాంక అన్నారు. ఏరియా ఆసుపత్రి పర్యవేక్షక అధికారిణిగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న అనంతరం మంగళవారం స్థానిక ఆసుపత్రిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు రోగులతో పాటు వచ్చే వారికి ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో తమ వైద్యులు, వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి తగు సూచనలు చేస్తామన్నారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది యొక్క వివరాలను డిస్ ప్లేలో పెడతామన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఉన్న శాసనసభ్యుల కమిటీతో చర్చించి ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగదని, అసౌకర్యం కలిగే పరిస్థితులు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో వైద్యులు చంద్రశేఖర్, రమేష్, లావణ్య, భారతి, సరోజినీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆప్కాస్ రద్దు ఆలోచన ఉపసంహరించుకోవాలి

మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ డిమాండ్



విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్: ఆప్కాస్ విధానం రద్దు చేసే ఆలోచనను ప్రభుత్వం ఉపసం హరించుకోవాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సభ్యులు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లె వెంకటరమణ మాట్లాడుతూ పొరుగు సేవలు కార్మికుల కోసం గత వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆప్కాస్‌ను రద్దు చేయా లని గురువారం జరిగిన మంత్రివర్గం తీర్మాని ంచినట్లు పత్రికల్లో వచ్చిందని ఈ ప్రకటనతో ఆప్కాస్‌లో ఉన్న పొరుగు సేవల కార్మికు లందరిలోనూ తీవ్ర భయాందోళన నెలకొం దన్నారు. ఆప్కాస్‌ను రద్దు చేస్తే తిరిగి దళారీ వ్యవస్థ రంగంలోకి వస్తుందని ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయే ప్రమాదం ఏర్పడి పొరుగు సేవల కార్మికుల్లో నెలకొన్న భయాందోళనలను తొల గించి ఉద్యోగ భద్రత, భరోసా కల్పించే విధంగా టీడీపీ కూటమి ప్రభుత్వం వెంటనే స్పం దించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింహాచలం, శంకర్రావు, శివ, రాజేషు, సంతు, నరేష్, గంగయ్యలు, గంగరాజు, మజ్జి, అప్పారావు, రవి, విప్పలమ్మ, కాపులమ్మ, శాంతి పాల్గొన్నారు.

రాబోయే కాలంలో వైసీపీ గల్లంతు



విశాలాంధ్ర - పాచిపెంట: వైసీపీ నాయకులు చౌకబారు విమర్శలతో అందరి మనసులను కూటమి పార్టీ దోచుకుంటుందని దీంతో వైసీపీ పార్టీ గల్లంతు కావడం ఖాయమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ముఖి సూర్య నారాయణ అన్నారు. మండలంలో గల పీ.కోనవలస గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాలూరు నియోజకవర్గంలో 18 ఏళ్లుగా ఎమ్మెల్యేగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రిగా రాజన్న దొర కొనసాగారని ఆయన నియోజకవర్గానికి చేసిన దేమిటిని ప్రశ్నించారు. రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి చేసిన విమర్శలు ఉందాతనంగా సాహేతుకంగా ఉండాలని అన్నారు. సాలూరు నియోజకవర్గ ఉమ్మడి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజలలో మమేకమవుతున్న తీరును చూసి ఓర్వలేక దిగజారుడు విమర్శలు చేయడం బాధాకరమని ఆయన అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి ఉంటే ప్రజలు వైసీపీని గెలిపించే వారని వారు చేసిన అభివృద్ధి బాగా లేకనే 11 సీట్లకు పరిమితం చేసిన విషయాన్ని మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్న దొర తెలుసుకోక పోవడం బాధాకరమని అన్నారు. ఎన్ని విమర్శలు చేసిన మంత్రి గుమ్మడి సంధ్యారాణిని ఢీకొట్టడం ఎవరి తరం కాదని అన్నారు. 1/70 యాక్ట్‌తో గిరిజనులను మభ్యపెడుతున్నారని ఆ యాక్టుపై దేశం పార్టీ ఎలాంటి ప్రతిపాదనలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాంచాలి సర్పంచ్ గూడెపు యుగంధర్, టీడీపీ యూత్ అధ్యక్షుడు కనకారావు, పాచిపెంట ఎంపీటీసీ పల్లేడ ఉమామహేశ్వరరావు, మిర్తి వలస సర్పంచ్ ప్రతినిధి కొత్తల పోలినాయుడు, నరసింహారావు, పెద్ద గడ్డ నీటి సంఘం అధ్యక్షులు మతల బలరాం మాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్ అభ్యర్థి తరపున కూటమి ప్రచారం

విశాలాంధ్ర - దేవీపట్నం: రంపచోడవరం నియోజకవర్గం దేవిపట్నం మండలం శరభవరం గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం తరపున కూటమి నాయకులు విస్తృత ప్రచారం మంగళవారం చేపట్టారు. 1వ బ్యాలెట్ పైన అమూల్యమైన ఓటును వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని గ్రాడ్యుయేట్స్‌ని కలిసి అభ్యర్థించటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర రావు, మండ్రు మందుసూదన్ రావు,కన్వీనర్ ఇంచార్జ్ మాగపు బాబురావు, సీనియర్ నాయకులు జొన్నల నానీ, కారం పోశమ్మ, కోసు శాంతకుమారి, యాండ్ర ఆంజనేయులు , జొన్నల రాంబాబు, జోగి చిన్న కాసు, మడకం శ్రీనివాసు దొర, సూరి నాన్ని, జొన్నల శ్రీను, కుంజం తాతజీ, కొమరం నాగు తదితరులు పాల్గొన్నారు.

డొంకరాయి జలాశయం నుంచి 3వేల క్యూసెక్కుల నీరు విడుదల

విశాలాంధ్ర - సీలేరు: డొంకరాయి జలాశయం నుంచి 3వేల క్యూసెక్కుల నీటిని మంగళవారం నుంచి గోదావరి డెల్టాకు విడుదల చేస్తున్నామని ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. గోదావరి డెల్టా రబీ

పంటలకు సీలేరు కాంప్లెక్స్ నుంచి 10 టిఎంసిల నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులు జెన్‌కో ఉన్నతాధికార్లను కోరడంతో తమ అధికార్ల ఆదేశాల మేరకు డొంకరాయి జలాశయం నుంచి 3వేల క్యూసెక్కుల నీటిని విద్యుత్ ఉత్పత్తి చేయకుండా నేరుగా గోదావరి డెల్టాకు విడుదల చేస్తున్నామన్నారు. 10 టిఎంసిల నీటిని 3 వేల క్యూసెక్కుల చొప్పున 40 రోజుల పాటు నీటి విడుదల కొనసాగించాలని ఇరిగేషన్ అధికార్లు కోరినట్లు తెలిపారు. అలాగే కాంప్లెక్స్ పరిధిలోని పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి ద్వారా మరో నాలుగు వేల క్యూసెక్కుల నీరు కూడా గోదావరి డెల్టాకు చేరుతుందని తెలిపారు.

వై.రామవరంలో మన్యం బంద్ సంపూర్ణం

విశాలాంధ్ర - వై.రామవరం: 1/70 చట్టం సవరణ చేయాలంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నేడు, రేపు తలపెట్టిన మన్యం బంద్ పిలుపులో భాగంగా ఆదివాసీ సంఘాల



నాయకులు మంగళవారం శాంతియుత వాతావరణంలో బంద్‌కు మద్దతు పలికారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసనలు తెలిపారు. రేపటి బంద్‌కు దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు స్వచ్ఛందంగా మూసివేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదివాసీ చైతన్య వేదిక సంక్షేమ సంఘం జిల్లా సెక్రటరీ మదిగొంట వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు పుడిగి లక్ష్మణరావు, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజులబాబు పండుగ

విశాలాంధ్ర - రాజవొమ్మంగి: రథ సప్తమి మొదలైన నుండి శివ రాత్రి వరకు మన్యంలో గిరిజనులు రాజుల బాబు పండుగలను ఘనంగా నిర్వహించారు. రాజవొమ్మంగి మండలం బోరుగుపల్లి గ్రామస్తులు మంగళవారం ఘనంగా రాజుల బాబు పండుగను జరుపుకున్నారు. పొత్తూరు, మేలెం కుటుంబాల వ్యక్తులు తమ జీడిమామిడి తోటలో తమ కులదైవమైన రాజులబాబుకు కోళ్లను, మేకలను బలిచ్చి గ్రామస్తులందరిని పిలిచి భోజనాలు పెట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధ్యక్షుడు గొల్లపూడి పెద్దిరాజు, ఇతర నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.

పాము కాటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కొయ్యూరు: పాము కాటుతో విశాఖపట్నం కింగ్ జార్జ్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ తూబే రాజుబాబు అనే వ్యక్తి మృత్యువాత పడ్డారు. కొయ్యూరు మండలం మంప పంచాయతీ చిక్కుడుపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త తూబే రాజబాబు తన వ్యవసాయ భూమిలో పనులు చేస్తుండగా పాము కాటు వేయడంతో కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అయితే వైద్య సేవలు పొందుతూ రాజబాబు సోమవారం రాత్రి మృతి చెందినట్లు మాజీ ఎంపీటీసీ బుద్ధరాజు శివరామరాజు తెలిపారు. దీంతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి.

ఉనికిని చాటుకునేందుకే వైసీపీ రాద్ధాంతం

విశాలాంధ్ర - చింతపల్లి: వైసీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉనికిని చాటుకునేందుకే అయ్యన్న పాత్రుని వ్యాఖ్యలను వక్రీకరించి మన్యం బంద్ పేరిట రాద్ధాంతం చేస్తున్నారని టీడీపీ సీనియర్ నేత, ఆ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి చల్లంగి లక్ష్మణరావు అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు, మరో సీనియర్ నాయకుడు పెదిరెడ్ల బేతాళుడులతో కలిసి మంగళవారం ఆయన

మాట్లాడుతూ గడచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో నాటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గిరిజనులకు అన్ని విధాల అన్యాయం చేసినప్పటికీ ఉలుకు పలుకు లేకుండా ఉత్సవ విగ్రహాల్లా ఉన్న ఆ పార్టీ ప్రజాప్రతినిధులు నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని ముఖ్యంగా మన్య ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించడమే గాక ప్రజా ప్రతినిధులు గౌరవింపబడేలా నిధులు మంజూరు చేస్తుంటే నాడు నోరు మెదపలేని ప్రజాప్రతినిధులు నేడు అయ్యన్న వ్యాఖ్యలను అడ్డం పెట్టుకొని ఉనికిని చాటుకునేందుకు రోడ్లపైకి వచ్చి రాద్ధాంతం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి నాగేశ్వరరావు, మొట్టడం వెంకటరమణ, అరడ వీరబాబు, ఎస్ నాగం నాయుడు, దాసు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యన్న ఆదివాసులకు క్షమాపణలు చెప్పాలి

విశాలాంధ్ర - చింతూరు: ఏజెన్సీ అభివృద్ధికి 1/70 చట్ట సవరణ పరిష్కారమని ఏజెన్సీ ఆదివాసి హక్కులను కించపరిచే విధంగా మాట్లాడిన అసెంబ్లీ స్పీకర్ వ్యాఖ్యలకు నిరసనగా 48 గంటల మన్యం బంద్ మండలంలో మొదటి రోజు జయప్రదంగా కొనసాగిందని రెండో రోజు

ప్రజానీకం ఆదివాసి యువత అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్ పిలుపునిచ్చారు. చింతూరు ఆదివాసి గిరిజన సంఘాల పిలుపు 48 గంటలు మన్యం బంద్ పిలుపులో భాగంగా మొదటి రోజు మంగళవారం చింతూరు సెంటర్లో వ్యాపార దుకాణాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలు సంపూర్ణ బంద్ నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు వండా కృష్ణయ్య, బుగ్గ ముత్తయ్య, ఆదివాసి ఉపాధ్యాయ నాయకులు, సోడ్ నారాయణ జేఏసీ నాయకులు టి రవి, కాక సీతారామయ్య, గిరిజన సంఘం నాయకులు కురసం బ్రహ్మయ్య కారం నాగేష్, పాండు నాగర్జున్ పొడియం,లక్ష్మణ్, కారం సుబ్బారావు, మల్లం సుబ్బమ్మ, సవలం కన్నయ్య, సోడే రాఘవయ్య, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

1/70 చట్టం సవరణ ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదు

టీడీపీ మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు

విశాలాంధ్ర - డుంబ్రిగూడ: గిరిజన ప్రాంతంలో రక్షణ కవచంగా ఉన్న 1/70చట్ట సవరణ ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని టిడిపి మండల అధ్యక్షుడు టి.సుబ్బారావు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం గిరిజన చట్టాలు, హక్కుల పరిరక్షణకే కట్టుబడి ఉండి పని చేస్తోందన్నారు. జీఓ నంబరు 3తో గిరిజనులకే ఉద్యోగాలు

కల్పించిన ఘనత చంద్రబాబుకే ఉందని చెప్పారు. జీఓ నంబరు 3ను రద్దు చేసి వైసీపీ గిరిజనులకు తీవ్రంగా అన్యాయం చేసిందన్నారు. అయిదేళ్లలో గిరిజన ఎమ్మెల్యేలు జీఓ నంబరు 3 పునరుద్ధరణకు ఎందుకు నోరు మెదపలేదని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వులు రద్దు అయ్యాయని అన్నారు. 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఘంట పథంగా చెబుతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు స్వామి, గంగాధర్, చంటి, సంహాద్రి, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరంలో బంద్ ప్రశాంతం

విశాలాంధ్ర - రంపచోడవరం: రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులపాటు మన్యం బంద్ పిలుపులో భాగంగా మొదటి రోజు అయిన మంగళవారం రంపచోడవరం మండలంలో బంద్ ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా జరిగింది. ఈ బందులో సిపిఎం, సిఐటియు, అఖిలపక్ష ప్రజాసంఘాలు, గిరిజన సంఘాలు, వైఎస్ఆర్సిపి పార్టీల నాయకులు తెల్లవారుజాము నుండి రోడ్లపై చేరుకుని తమ నిరసనను తెలియజేశారు. రంపచోడవరం లో జరుగుతున్న 48 గంటల బంద్ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మట్ల వాణిశ్రీ, కంభం శాంతి రాజు మరియు రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొని అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని గిరిజన చట్టాలను పటిష్టంగా అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తమ వైఖరిని తెలియజేయాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఏఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పన కిరణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంభం శాంతిరాజు, రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు, ప్రగతిశీల ప్రజా సంఘం నాయకులు, వైయస్సార్ పార్టీ నాయకులు ఇతర గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు..

విశాలాంధ్ర
పేజి: 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
బుధవారం 12, ఫిబ్రవరి 2025

ఆశ్రమ పాఠశాలను పరిశీలించిన డిప్యూటీ డీఈవో కుమార్

విశాలాంధ్ర - సీతంపేట: ఐటిడిఏ పరిధిలో గల ముత్యాలు గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఉప విద్యా శాఖ అధికారి కెఆర్పి. కుమార్ మంగళవారం పరిశీలించారు. పదవతరగతి విద్యార్థులు రాస్తున్న ప్రీ ఫైనల్ పరీక్షలను పరిశీలించారు. విద్యార్థులకు మంచి మెనూ పెట్టాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయనులు పాల్గొన్నారు.

'అగ్రి' బాధితులకు న్యాయం జరిగేనా....?

ప్రభుత్వ హామీలతోనే సరిపెడతారా..... బాధితులకు న్యాయం కోసం పది సంవత్సరాలుగా పోరాడుతున్న అగ్రిగోల్డ్ అసోసియేషన్

విశాలాంధ్ర - బెలగాం : అగ్రిగోల్డ్ ఇదొక సంస్థ కాదు.... అప్పట్లో అగ్రిగోల్డ్ అంటేనే నిరుపేద, చిన్న, సన్నకారు ప్రజల కుటుంబాలలో ఆశలు రేకెత్తించిన ఓ పొదుపు చేసే ఆయుధం. చిన్న పొదుపు రేపటి జీవితానికి మదుపు అన్న చందంగా అగ్రిగోల్డ్ లో దాచిపెట్టి భవిష్యత్తులో ఏదో పని కోసం ఆ డబ్బును తిరిగి ఉపయోగించుకుందాం అన్న ఎంతోమంది ఆశావహులు ఆ సంస్థలో ఎంతోమంది రోజుకింత అంటూ రూపాయలు ఒక్కొక్కరు దాచిపెట్టి చివరకు మనీ లాండరింగ్ లో మోసపోయారు. 2014లో బోర్డు తిప్పేసిన అగ్రిగోల్డ్ యాజమాన్యం. అగ్రిగోల్డ్ కష్టమర్స్ %ం% ఏజెంట్స్ అసోసియేషన్ పోరాటంతో అప్పటి ప్రభుత్వం అగ్రిగోల్డ్ యాజమాన్యాన్ని అరెస్టు చేసి సిబిఐ చేతుల్లో అప్పజెప్పింది. అగ్రిగోల్డ్ కంపెనీ కేవలం ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా భారతదేశం మొత్తం మీద 7రాష్ట్రాలలో తనదైన శైలిలో ముద్ర వేసుకుంటూ.. నిరుపేద సన్న చిన్న కారు ప్రజల నుండి అందిన కాటికి దోచుకుంటూ వారి డబ్బుతో సంస్థ పేరుతో రియల్ ఎస్టేట్ ఇతర వ్యాపారాలలో ప్రజల సొమ్మును పెట్టి అంచెలంచెలుగా ఎదిగి వ్యాపార రంగంలో తనకంటూ ఓ ప్రత్యేకత చాటుకుంటూ కొన్ని సంవత్సరాల వరకు తన వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా విస్తరింపచేసింది. అయితే చివరకు ఏమైందో గాని 2014లో బోర్డు తిప్పేసిన అగ్రిగోల్డ్ యాజమాన్యం అప్పటినుండి ఇప్పటిదాకా అందులో బాధితులతో పాటు బోర్డు సభ్యులు కూడా మరణించిన బోర్డు తిప్పేసిన అగ్రిగోల్డ్ ఆస్తులను ప్రభుత్వం తన గుప్పెట్లో ఉంచుకొని వాటిని బాధితులకు వారు డిపాజిట్ చేసిన సొమ్ముతో పాటు ఇతర సొమ్మును కూడా కట్టబెట్టుతామని కల్లబొల్లి మాటలు చెబుతూ ఇప్పటికీ పది సంవత్సరాలు గడుస్తోంది. అగ్రిగోల్డ్ సంస్థ సుమారు 32 లక్షల మంది కష్టమర్లను కలిగి ఎనిమిది లక్షల మంది బాధితులు ఏజెంట్లుగా ఉండి అధిక వడ్డీకి ఆశపడి ఆ సంస్థ చేసిన మోసాలకు ఇప్పటికీ ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచిపోయారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటానని చెబుతూ సంస్థ యజమానులను సిబిఐకి అప్పజెప్పటమే కాకుండా వారు కూడపెట్టిన ఆస్తిని సైతం తన గుప్పెట్లోకి తీసుకుంది. ఆ తరువాత జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికలలో పాదయాత్ర సమయంలో అగ్రిగోల్డ్ బాధితులకు ఏజెంట్లకు ఎన్నికల తర్వాత కచ్చితంగా తాము అధికారం లోకి వస్తే వచ్చిన 3నెలల్లోనే అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తానని కల్లబొల్లి మాటలు చెబుతూ 5 సంవత్సరాలు అలానే దాటిపోయింది. ఈ 5 సంవత్సరాలలో ప్రభుత్వం అప్పుడెప్పుడో అగ్రిగోల్డ్ బాధితులకు వారు డిపాజిట్ చేసిన పదివేల రూపాయల నుండి 20వేల రూపాయల లోపు ఉన్నవారికి ప్రభుత్వం సాయం అందిస్తూ ఉందని ప్రలోభాలు చెప్పి కాసింతమంది బాధితులకు సాయం చేసినట్లు పెద్దగా ప్రచారాలు చేసుకొని ఇప్పటిదాకా వారి ఊసే ఎత్తకుండా అగ్రిగోల్డ్ బాధితులను మరిచిపోవటం చూస్తే అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో తాము చెప్పిన మాట కేవలం చద్దన్నం మూటగా మాత్రమే మిగిలిపోయిందని అంతేకాకుండా అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని చెబుతూ పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తూ అసోసియేషన్ ఇప్పటివరకు శాంతియుతంగా పోరాటం సాగిస్తూనే ఉంది. గత, ప్రస్తుత ప్రభుత్వంలోని నాయకులు అగ్రిగోల్డ్ ఆస్తులను, వందల ఎకరాలలో పెంచిన విలువైన ఎర్ర చందనం, టేకు, జమాయిల్ వంటి కోట్లు విలువ చేసే వృక్ష సంపదను యథేచ్ఛగా పట్టపగలే యంత్రాల సాయంతో తరలిస్తున్నా ప్రభుత్వ అధికారులు, ఎపి సిఐడి చోద్యం చూస్తున్నారు. ఈ పరిణామాలు చూస్తుంటే అగ్రిగోల్డ్ బాధితులు మరో తీవ్ర ఉద్యమం చేస్తేనే గానీ న్యాయం జరిగేటట్లు లేదని బాధితులు భావిస్తున్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సహకారంతో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముప్పాళ్ల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 2017-18 సంవత్సర కాలంలో సాగించిన ఉద్యమంలా మరింత ఉధృతంగా సాగించడానికి బాధితులు కదలివచ్చి సన్నద్ధం అవుతున్నారు.

అయ్యన్నపాత్రుడ్ని స్పీకర్ పదవి నుండి తొలగించాలి

విశాలాంధ్ర - ఎటపాక: 1/70 చట్ట సవరణ చేయాలని వ్యాఖ్యలు చేసిన స్పీకర్ అయ్యన్నపాత్రుడను ఆ పదవి నుండి తక్షణమే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కాకా అర్జున్ డిమాండ్ చేశారు. మండల కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు, పాఠశాలు, దుకాణాలు బంద్ సందర్భంగా మూతపడ్డాయి. మన్యం బంద్ లో ఏపీ ఆదివాసీ గిరిజన సంఘం, ఆదివాసీ సంఘాలు, సిపిఎం బంద్ లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా కాకా అర్జున్ దొర మాట్లాడుతూ 1/70 చట్ట సవరణ చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు ఆదివాసీ హక్కులకు భంగం కలిగించేలా ఉన్నాయని, వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ఆదివాసీలపై, వారి చట్టాలపై గౌరవం ఉంటే ప్రభుత్వం వెంటనే స్పందించి స్పీకర్ అయ్యన్నపాత్రుడు ని స్పీకర్ పదవి నుండి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఐ వి, గిరిజన సంఘం మండల కార్యదర్శి ఇరపా అజయ్, సిపిఎం మండల కమిటీ సభ్యులు పులుసు బాలకృష్ణ, ఇరపా సత్యం, బుద్దుల భద్రయ్య, సోందే రామారావు, సవలం రాము, పొడియం రత్తమ్మ, సీఐటీయూ నాయకులు తోట శ్రీను, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు నక్కా సూరిబాబు, పూనెం వెంకట్రావు, భీష్మ, సీసం సురేష్, సీసం కొండ, ఆసు ప్రసాద్, కాకా వీరయ్య, సోయం పెదబాబు, వెంకటేష్, యువజన సంఘం నాయకులు నూతలపాటి సుధాకర్, తాటి అశోక్, వసుపులేటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : మండలంలోని లచ్చయ్యపేట గ్రామంలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రీసర్వే చేపడుతున్న ప్రక్రియను గ్రామ రెవిన్యూ అధికారి, సర్వే అధికారులను అడిగి తెలుసుకున్న ఆమె పలు సూచనలు చేశారు. రైతులకు, రీసర్వేతో ప్రజలకు, రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లరాదని తహసీల్దార్, సర్వే అధికారులను ఆమె ఆదేశించారు. అనంతరం రైతులతో మాట్లాడి రీ సర్వే జరుగుతున్న తీరుపట్ల అభిప్రాయాలను జేసీ అడిగి తెలుసుకొని, సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈపర్యటనలో తహసీల్దార్ ప్రసన్నకుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఉమామహేశ్వరరావు,సర్వే అధికారులు, గ్రామ రెవిన్యూ అధికారులు, రైతులు తదితరులు హాజరయ్యారు.

నేడు యధావిధిగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

విశాలాంధ్ర- పాడేరు : బంద్ విరమణ దృష్ట్యా ఈ నెల 12వ తేదీన నిర్వహించవలసిన ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలను యధావిధిగా కొనసాగిస్తామని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 11వ తేదీన రద్దు చేసిన ప్రాక్టికల్ పరీక్షను తిరిగి ఎప్పుడు నిర్వహించేది ప్రకటిస్తామని చెప్పారు.

పీహెచ్‌సీల పరిధిలో పీఎంఎస్ఎంఏ

విశాలాంధ్ర, సీతానగరం: మండలంలోని సీతానగరం, పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పిఎంఎస్ఎంఎ కార్యక్రమం ద్వారా గర్భిణీ స్త్రీలను తనిఖీలు నిర్వహించి పలు సూచనలు చేసినట్లు వైద్యులు ఉషారాణి, పావని, రాధాకాంత్, రమ్యలు తెలిపారు. గర్భిణీలు ఆరోగ్యపరమైన విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని, రక్తహీనత లేకుండా తగు చర్యలు తీసుకోవాలని, పోషకపదార్థాలను సక్రమంగా వాడాలని తెలిపారు. వారికి చికిత్సలు చేపట్టి మందులను అందజేసినట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

విశాలాంధ్ర - సీతంపేట: కుసిమి గ్రామపంచాయతీలో సంతమల్లి గ్రామంలో జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపనులును మంగళవారం ఎంపీడీవో గీతాంజలి పర్యవేక్షించడం జరిగింది. వేతనదారులకు మస్టర్ లో హాజరు మరియు పని ప్రదేశంలో పని పరిమాణంని కొలిచి కుసుమి ఫీల్డ్ అసిస్టెంట్ పుష్పనాదం మరియు వేతన దారులకు అభినందించడం జరిగింది. ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధులతో జరుగుతున్నటువంటి రోడ్డు పనులు, ప్రహరీ గోడ పనులు త్వరితగతిన పూర్తి చేయవలెనని ఆదేశించారు. కుసిమి ప్రాథమిక పాఠశాల సందర్శనలో మధ్యాహ్నం భోజనంలో పిల్లలకు అందుతున్న ఆహారాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో కుసిమి పంచాయతీ కార్యదర్శి రాజారావు, వెల్ఫేర్ అసిస్టెంట్ సుదర్శన్, వెటర్నరీ అసిస్టెంట్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఐటిడిఏ పీఓ అశుతోష్ శ్రీవాత్సవ

విశాలాంధ్ర - పార్వతీపురం: పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని 10వ తరగతి చదివే విద్యార్థులందరూ పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణతను సాధించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాత్సవ తెలిపారు. మంగళవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గురుకుల పాఠశాలల ప్రధానాచార్యులు, వసతి గృహ సంక్షేమ అధికారులతో పదవ తరగతి పరీక్షల నిర్వహణపై పీఓ సమీక్షించారు. పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో అందరు విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా సంబంధిత ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. సి,డి గ్రేడ్ విద్యార్థుల పట్ల సబ్జెక్టు టీచర్స్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచి, తర్ఫీదు ఇచ్చి వారిని బి గ్రేడ్ లోనికి తీసుకురావాలని ఆదేశించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా తగినకౌన్సిలింగ్ ఇవ్వాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. సికెల్ సెల్, అనీమియాతో బాధపడుచున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వారికి స్పెషల్ డైట్ అందించాలని తెలిపారు. సికెల్ సెల్ అనీమియా నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని, ప్రతి 40మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు అడాప్ట్ చేసుకొని నిరంతరం వారి ప్రవర్తన పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు.విద్యార్థులను వారి తల్లిదండ్రులతో ఇంటికి పంపినప్పుడు విధిగా, అందుకు గల కారణాలను వ్రాత పూర్వకంగా తీసుకోవాలని చెప్పారు . జోగంపేట ప్రతిభపాఠశాలకు ఇతర గిరిజన సంక్షేమ పాఠశాలల నుంచి ఉపాధ్యాయులనుసర్దుబాటుచేసి సమస్యను పరిష్కరించామని వివరించారు. గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి మాట్లాడుతూ 10వతరగతి పబ్లిక్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణతతో పాటు విద్యార్థులు ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, వాటి బాధ్యత పీడీ, పీఈటీలకు అప్పగించాలని ఆదేశించారు. వండిన ఆహార పదార్థాలను ప్రధానోపాధ్యాయులు క్రమం తప్పకుండ రుచి చూడాలన్నారు. మరుగుదొడ్లకు విద్యుత్, నీటి సదుపాయాలు కల్పించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర , స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతి 3వ శనివారం పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా చేసుకోవాలని తెలియజేశారు. నివాస్ పోర్టల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరములు తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ వి.సిహెచ్.మోహన రాయుడు, కురుపాం, గుమ్మలక్ష్మీపురం సహాయ గిరిజన సంక్షేమ అధికారులు కోసలచంద్రబాబు, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

1/70 చట్టం రద్దు చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి లేదు

జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు : 1/70 చట్టం రద్దు చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఎ. ఎస్. దినేష్ కుమార్ స్పష్టం చేసారు. గిరిజన లేదని జిల్లా కలెక్టర్ చట్టాలను , హక్కులను పరిరక్షిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని పేర్కొన్నారు. 1/70 చట్టాని రద్దు చేస్తారనే అపోహాలను గిరిజనులు నమ్మవద్దన్నారు. గిరిజన సంఘాల నేతలు, జె ఎసి నేతలతో మంగళవారం కలెక్టరేట్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన హక్కులకు భంగం కలగకుండా గిరిజన చట్టాలను పక్కాగా అమలు చేస్తామని జిల్లా కలెక్టర్ చెప్పారు. గిరిజన సంఘాల నేతల అభిప్రాయాలను సావధానంగా విని వాటికీ వివరణ ఇచ్చారు. గిరిజన సంఘాల వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లామని దాని మీద ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేసారని చెప్పారు. మంగళవారం ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేశారని చెప్పారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి 1/70 చట్టం మార్చే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని వెల్లడించారని అన్నారు. ఈ సమావేశంలో గిరిజన సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చింతపల్లిలో బంద్ సంపూర్ణం

స్వచ్ఛందంగా మూతపడ్డ దుకాణాలు

విశాలాంధ్ర - చింతపల్లి: అయ్యన్నపాత్రుడు 1/70 చట్టంపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ అన్ని గిరిజన సంఘాలు, వైకాపా, అఖిలపక్ష నాయకులు 11,12 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన మన్యం బంద్ తొలి రోజైన మంగళవారం చింతపల్లిలో సంపూర్ణంగా జరిగింది. ఈ నేపథ్యంలో దుకాణ సముదాయాలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ప్రైవేట్ వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఆర్టీసీ సర్వీసుల సైతం అరకొరగా తిరిగాయి. ప్రభుత్వ కార్యాలయాలు పనిచేశాయి. స్థానిక హనుమాన్ కూడలిలో గిరిజన సంఘాలు, వైకాపా, అఖిలపక్ష పార్టీలు నాయకులు జై ఆదివాసి, జై జై ఆదివాసి, అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, జెడ్పీ పి టీ సీ సభ్యుడు పోతురాజు బాలయ్య ,చింతపల్లి, చౌడుపల్లి, సర్పంచ్ లు దురియా పుష్పలత, గెమ్మెలి లలిత, ఎర్రబొమ్మలు ఎం పి టి సి, సెగ్గె సత్తిబాబు, స్థానిక ఎం పి టి సి.,చిందాడ జయలక్ష్మి, మాజీ ఎంపిపి కవడం మత్స్యమ్మ, సి పి ఎం నాయకులు బోనంగి చిన్నయ్య పడాల్, ధనుంజయ్, సిపిఐ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు, వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్ పర్సన్ జల్లి హలియారాణి, కాంగ్రెస్ పార్టీ గూడెం కొత్త వీధి మండల అధ్యక్షుడు చిరంజీవి, మాజీ వైస్ ఎంపీపీ భూసరి కృష్ణారావు, మహిళ నాయకురాళ్ళు కవడం కాసులమ్మ, కాగి వెంకయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.